# తెలంగాణ ప్రభుత్వం

## మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా

### పత్రిక ప్రకటన

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లోని ఖాళీగా ఉన్న (153) అంగన్వాడి టీచర్లు మరియు (280) అంగన్వాడీ ఆయా పోస్టులను భర్తీ చేయుటకు గాను (నోటిఫికేషన్ నెం:A/290/2026, తేది:-07.10.2026) అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు కోరబడుచున్నాయి. ఖాళీలు మరియు అర్హతకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఈ http://wdcw.tg.nic.in వెబ్సైట్ నందు సందర్శించాలి.

ఆన్లైన్ దరఖాస్తు ప్రారంభ తేది :-09.10.2026

చివరి తేది :-23.10.2026 (సాయంత్రం 5 గంటల వరకు)

ప్రాజెక్టుల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు:-

| క్ర.సం. | ఐసిడిఎస్ ప్రాజెక్టు | ప్రాజెక్ట్ పరిధి లోని మండలాలు | అంగన్వాడి టీచర్ పోస్టులు | అంగన్వాడి ఆయా పోస్టులు |
|---|---|---|---|---|
| 1 | సిర్పూర్ –టి | కౌటాల,బెజ్జూర్,చింతలమానేపల్లి, పెంచికల్పేట,సిర్పూర్-టి | 9 | 19 |
| 2 | కాగజ్ నగర్ | దహేగాం, కాగజ్ నగర్ | 4 | 7 |
| 3 | ఆసిఫాబాద్ | రెబ్బెన,ఆసిఫాబాద్,తిర్యాని | 49 | 75 |
| 4 | జైనూర్ | సిర్పూర్(యు),లింగాపూర్,జైనూర్ | 39 | 124 |
| 5 | వాంకిడి | కెరమెరి, వాంకిడి | 52 | 55 |
| | | | 153 | 280 |

అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు:-

1. విద్యార్హత: అభ్యర్థిని తప్పనిసరిగా కనీసం ఇంటర్మీడియట్ / 12వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి.
2. అంగన్వాడీ ఆయా పోస్టునకు ఇంటర్మీడియట్ / 12వ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు అందుబాటులో లేని యెడల ఎస్.ఎస్.సి/ 10 వ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులను పరిగణలోనికి తీసుకొనబడును.
3. వయస్సు: దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 01-07-2026 నాటికి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయస్సు మించకుండా ఉండవలెను.
4. స్థానికత: దరఖాస్తు చేసే అభ్యర్థి స్థానిక మహిళ అయి ఉండాలి. పట్టణ ప్రాంతంలో అయితే సంబంధిత వార్డులో నివసించాలి. గ్రామీణ ప్రాంతంలో అయితే సంబంధిత గ్రామపంచాయతీలో నివసించాలి,
5. SC/ST సబ్ప్లాన్ ప్రకారం SC ఆవాసానికి కేటాయించిన పోస్టులకు, అదే గ్రామ పంచాయతికి చెందిన SC అభ్యర్థులు మాత్రమే అర్హులు. (SC Earmark)
6. SC/ST సబ్ప్లాన్ ప్రకారం ST ఆవాసానికి కేటాయించిన పోస్టులకు, అదే హామ్లెట్ /ఆవాసానికి చెందిన ST అభ్యర్థులు మాత్రమే అర్హులు. (ST Earmark)

అభ్యర్థుల ఎంపిక విధానం:-

1. ఇంటర్మీడియట్ / 12వ తరగతి మార్కులు -మార్కుల మెరిట్ నకు : 70 మార్కులు.
2. ప్రత్యేక కేటగిరీలు: వితంతువులు - 5 మార్కులు.
3. అనాథలు (JJ Act, 2015 ప్రకారం) - 10 మార్కులు.
4. దివ్యాంగులు (RPWD Act, 2016 ప్రకారం) - 5 మార్కులు.
5. జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ : 10 మార్కులు.

**<u>ఆన్‌లైన్‌లో జతపరచవలసిన ధ్రువ పత్రాలు (Scanned copies):-</u>**

- పుట్టిన తేది / వయస్సు ధృవీకరణ పత్రం (SSC Memo).
- నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి తహసీల్దార్ గారి ద్వారా ఒక సంవత్సరంలోపు తీసుకున్న నివాస ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జతపరచాలి.
- ఇంటర్ / 12వ విద్యార్హతల మార్కుల జాబితా (Memo).
- అభ్యర్థులు తప్పనిసరిగా తహసీల్దార్ గారి ద్వారా ధృవీకరించబడిన కుల ధృవీకరణ పత్రం జతపరచాలి.
- ప్రత్యేక కేటగిరి వర్తించేవారు (Special Category): సదరం ధృవీకరణ పత్రం (దివ్యాంగులు), భర్త మరణ ధృవీకరణ పత్రం (వితంతువులు), అనాథ ధృవీకరణ పత్రం (JJ Act, 2015 ప్రకారం).

**గమనిక:-**

A) ఎస్.సి. గ్రూప్-I, గ్రూప్-II మరియు గ్రూప్-III పోస్టులకు దరఖాస్తు చేయు అభ్యర్థులు: ఎస్.సి. గ్రూప్-I, గ్రూప్-II మరియు గ్రూప్-III లకు రిజర్వ్ చేయబడిన పోస్టులకు సంబంధిత గ్రూపుకు చెందిన అర్హులైన అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో, జి.ఓ.ఎం.ఎస్. నం.10, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి (POA.A2) శాఖ, తేది: 14.04.2025 లోని నిబంధనల ప్రకారం, తదుపరి ఎస్.సి. గ్రూపుకు చెందిన అర్హులైన అభ్యర్థులతో ఈ పోస్టులను భర్తీ చేయుటకు అవకాశం కలదు. అందువల్ల, నోటిఫికేషన్‌లో సూచించిన ఎస్.సి. గ్రూపును ఎంపిక చేసుకొని, తదుపరి మిగతా ఎస్.సి. గ్రూపులకు చెందిన అర్హులైన అభ్యర్థులు కూడా ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించవలెను.

B) దరఖాస్తుతో పాటు తగు ధృవీకరణ పత్రాలుతో తేది:09.10.2026 నుండి 23.10.2026 సాయంత్రం 5.00 గం.ల లోపు ఆన్ లైన్ http://wdcw.tg.nic.in ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

C) DWO/CDPO/ప్రజావాణి/పోస్టు/ఈ-మెయిల్ ద్వారా సమర్పించిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోబడవు. కేవలం ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను, ధృవీకరణ పత్రములు మాత్రమే పరిగణలోకి తీసుకోబడును.

ఈ నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దు చేయుటకు, సవరించుటకు, మార్పులు చేయుటకు లేదా అవసరమైన ఇతర నిర్ణయాలు తీసుకొనుటకు శ్రీయుత కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్/ఛైర్మన్, కుమురంభీం ఆసిఫాబాద్ గారికి పూర్తి అధికారం కలదు. (కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్/ఛైర్మన్, జిల్లా స్థాయి అంగన్వాడి నియామక కమిటీ, కుమురంభీం ఆసిఫాబాద్ గారి తరపున , వారి అనుమతితో).

జిల్లా సంక్షేమ అధికారి,
మహిళలు, పిల్లలు, వికలాంగులు & వయో వృద్ధుల శాఖ,
కుమురంభీం ఆసిఫాబాద్.

**<u>దిని ప్రతి:</u>**

- శ్రీయుత సంచాలకులు, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, హైదరాబాద్, తెలంగాణ గారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించనైనది.
- శ్రీయుత కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్/ఛైర్మన్, కుమురంభీం ఆసిఫాబాద్ గారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించనైనది.
- శ్రీయుత ప్రాజెక్టు ఆఫీసర్,ఐ.టి.డి.ఎ. ఉట్నూర్ గారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించనైనది.
- శ్రీయుత జిల్లా పౌర సమాచార అధికారి, కుమురంభీం ఆసిఫాబాద్ గారికి తగు ప్రచురణ నిమిత్తం సమర్పించనైనది.
- శ్రీయుత సమస్త సిడిపిఓ (సిర్పూర్-టి ,కాగజ్ నగర్,ఆసిఫాబాద్,జైనూర్ ,వాంకిడి ) గారికి పత్రిక ప్రకటనలను జారీ చేయుటకు మరియు సంబంధిత గ్రామ పంచాయతీ / మండల కార్యాలయంలో / డివిజన్ కార్యాలయములలో నోటీసు బోర్డు పై అంటించుటకు సూచనలు జారీ చేయనైనది.